# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.05.11.2024.

**నగరంలో సాంకేతికతను ఆధారంగా చేసుకుని ట్రాఫిక్ నియంత్రణ**

**అస్త్రం యాప్ మరియు లైవ్ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ**

నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించే దిశలో భాగంగా **నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపిఎస్** గారు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని **లైవ్ డ్రోన్ కెమెరాల (లైవ్ డ్రోన్ ఇంటిగ్రేటెడ్ టు కమాండ్ కంట్రోల్) మరియు అస్త్రం యాప్** ల ద్వారా ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుంది.

విజయవాడ నగరంలో ఇబ్బడి ముబ్బడి గా పెరుగుతున్న ట్రాఫిక్ ను నియంత్రించే దిశలో సాంకేతికతను ఉపయోగించుకొని ఏ విధంగా జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కంజక్షన్స్ త్వరితగతిన తగ్గించి ప్రజలకు/ వాహనదారులకు రవాణాను సులభతరం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈరోజు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి ఎస్. గారు సమీక్ష సమావేశం నిర్వహించి ట్రాఫిక్ అధికారులకు పోలీసు సూచనలు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు ట్రాఫిక్ ఏడిసిపి ఏ వి ఎల్ ప్రసన్నకుమార్ గారు, ఏ. సి. పి లు, ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *